Edit with WPS Office

# Remorse of a Dissident (Alexander Zinoviev)

# ఒక కమ్యునిష్టు వ్యతిరేకి పశ్చాత్తాపము.

స్టాలిన్ పై హత్యా ప్రయత్నం చేసిన ఒక కమ్యునిష్టు వ్యతిరేకి పశ్చాత్తాపము.

ఇంతకీ ఈ కమ్యునిష్టు వ్యతిరేకిఏవరు? అతని చరిత్ర ఏమిటి?

పేరు అలెగ్జాండర్ జినోవీవ్ (1922-2006).

రష్యా తత్వవేత్త, సామాజిక శాస్త్రవేత్త, గణిత శాస్త్రజ్ఞుడు, రచయిత, స్టాలిన్ కి, కమ్యునిజానికి తీవ్ర వ్యతిరేకి. ప్రఖ్యాత అసమ్మతివాది.

ఆయన యువకుడిగా ఉన్నప్పుడు 1939 లో స్టాలిన్ పై జరిగిన హత్యా ప్రయత్నపు కుట్రలో భాగస్వామిగా నిర్బంధించ బడ్డాడు. అనంతర కాలంలో జినోవీవ్ మాస్కో స్టేట్ విశ్వవిద్యాలయంలో తర్క శాస్త్ర విభాగపు అధ్యక్షునిగా, ప్రొఫెసర్ గా ప్రఖ్యాతి గాంచాడు . 1978లొ రష్యాను వదిలి పశ్చిమ యూరపుకు వలస వెళ్ళి 1999 వరకు అక్కడే ఉన్నాడు.

1989-91 మధ్యకాలంలో సోవియెట్ రష్యాలో చోటుచేసుకున్న ప్రతీఘాత విప్లవానంతరం, సొవియెట్ యూనియన్ లోని సోషలిష్టు వ్యవస్థ లోనూ, పశ్చిమ యూరపులోని పెట్టుబడిదారీ వ్యవస్థ లోనూ చోటు చేసుకున్న పరిణామాలను పరిశీలించిన తరువాత
తన జీవితానుభవ సారాన్నుండి ఆయన ఆలోచనలలో పెనుమార్పు వచ్చింది. సోవియెట్ రష్యా యెడల, స్టాలిన్ యెడల తన గత కాలపు ప్రవర్తనకు తీవ్రపశ్చాత్తాపాన్ని వ్యక్తీకరిస్తూ సోవియెట్ ప్రజలను క్షమాపణ కోరాడు.

సోవియెట్ రష్యా పతనం పై 'ఇన్ డిఫెన్స్ అఫ్ కమ్యునిజం' కు ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో స్టాలిన్ కూ, సోవియెట్ రష్యా కూ వ్యతిరేకంగా తాను జరిపిన విద్వేష ప్రచారానికి, కుట్రపూరిత చర్యలకు గాఢ పశ్చాత్తాపం తెలిపాడు.

ఆయన తన ఒక రచనలో ఇలా రాశాడు.

"....... కమ్యునిజం రష్యా జీవనాంతర్భాగం. అది రష్యా ప్రజల జీవితాల్లోకి, ఆలోచనలలోకి ఎంత ప్రగాఢంగా చొచ్చుకుపోయిందంటే కమ్యునిజాన్ని నాశనంచేయటమంటే రష్యాను నాశనం చేయటం, చరిత్రనిర్మాతలైన రష్యన్లను నాశనం చేయటం.
[......] ఒక్క మాటలో వారు (పాశ్చాత్య ప్రచ్ఛన్న యుద్ధ కారులు) కమ్యునిజాన్ని నాశనం చేయాలనుకున్నారు, రష్యన్లను చంపారు. (నాశనం చేశారు.)

Edit with WPS Office

(Alexander Zinoviev, Russkaya tragediya (originally published in 2002), in AZ, Nesostoyavshiisya proekt, Moscow: Astrel' 2009, p.409).

2005 లొ ఒక ఇంటర్వ్యూలో "తాను స్టాలిన్ హత్యకు జరిగిన కుట్రలో భాగస్వామి ఐనందున 1939 లొ జరిగిన తన నిర్బంధం న్యాయ సమ్మతమే" అనిచెప్పాడు.
తాను జీవితకాలమంతా ద్వేషించిన స్టాలిన్ గురించి 1993 లో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విధంగా చెప్పాడు.
"అతను మానవజాతి చరిత్రలో అతి గొప్పవ్యక్తిగా నేను పరిగణిస్తాను. రష్యా చరిత్రలో నాదృష్టిలో అతను లెనిన్ కన్నా గొప్పవాడు. స్టాలిన్ బ్రతికున్నంతవరకూ నాకు ఆగర్భశతృవు. కాని అతనిని ఎల్లప్పుడూ గొప్ప వ్యక్తిగానే గుర్తించాను.

తన స్టాలిన్ వ్యతిరేకత గురించీ, స్టాలిన్ పై జరిగిన తన అరెస్టు (నిర్బంధం) గురించి ఈ విధంగా చెప్పాడు.

"17ఏళ్ళ వయస్సుకే నేను గుర్తింపుపొందిన స్టాలిన్ వ్యతిరేకిని. నా 'ఆలోచనలు' 'అనుభూతులు' అన్నీ స్టాలిన్ ని ఎలాచంపాలనే! మేము హత్యకు సంబంధించిన దాడికి సాంకేతిక సాధ్యాసాధ్యాల గురించి అధ్యయనం చేశాము. కొంత ప్రాక్టీసు కూడా చేశాము.1939 లో వారు నాకు ఉరిశిక్ష వేసి ఉంటే అది న్యాయసమ్మతమే. నేను స్టాలిన్ హత్యకు ప్రణాళిక సిద్ధంచేశాను. అది నేరంకాదా? స్టాలిన్ బ్రతికి ఉన్నంతకాలం నేను వేరే కోణంలో చూశాను. స్టాలిన్ మరణానంతరం ఒక శతాబ్దం వెనుకకు నేను తిరిగి చూస్తే స్టాలిన్ ఈ శతాబ్దం మొత్తానికే ఒక గొప్పరాజనీతిజ్ఞుడు , గొప్ప వ్యక్తి అని చెప్పగలను. ఒక వ్యక్తిని శాస్త్రీయ దృక్పథంతో చూడటానికీ, వ్యక్తిగత దృష్టితో చూడటానికీ చాలా తేడా ఉంటుంది."

జినోవివ్ కమ్యునిస్టో, మార్క్సిస్టు లెనినిస్టో కాదు. కాని యు.ఎస్.ఎస్.ఆర్.లో సోషలిస్టు వ్యవస్థ కూల్చి వేయబడిన తరువాత, సోషలిస్టు వ్యవస్థ సాధించిన విజయాలకు గట్టిసమర్ధకుడుగా మారాడు.

కొన్ని లోపాలు, సమస్యలూ  ఉన్నప్పటికీ పెట్టుబడిదారీ అనాగరికతకన్నా సోషలిస్టు వ్యవస్త ఉన్నతమైనదనీ, మానవీయమైనదనీ ఆయన గుర్తించాడు.

ఫ్రెంచ్ ఫిగారొ మేగజైన్ కు 1999లొ ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ లోని కొన్ని ముఖ్యాంశాలు:
ప్ర: కమ్యునిజంపై పోరాటం అనేది రష్యా కు వ్యతిరేకంగా జరిగిన కుట్ర అంటారా ?

జినోవివ్: స్పష్టంగా చెపుతున్నా. ఎందుకంటే ఈ సిగ్గుపడే హీనమైన పనిలో నేనూ ఒకప్పుడు భాగం పంచుకున్నాను. పాశ్చాత్యులు రష్యా వినాశాన్ని కోరి కార్యక్రమం రచించారు. నేను డాక్యుమెంట్లు చదివాను, (రీసెర్చ్) పరిశోధనలో పాలుపంచుకున్నాను. ఇదంతా సైద్ధాంతిక పోరాటం పేరున రష్యాను నాశనంచేయటానికి చేసిన కుట్ర .నాకు ఇది ఇంకెంత మాత్రమూ  భరించ గలిగేదిగాలేదు. నా దేశాన్ని, నాప్రజలను నాశనం చేసే శక్తులతో ఇంకెంత మాత్రమూ కొనసాగలేను. పాశ్చాత్యులు నాకు కొత్తే వారేమీకాదు.

Edit with WPS Office

నేను వారిని శత్రుసామ్రాజ్యం వారిగా భావిస్తాను.

తూర్పు యూరపులో కమ్యూనిష్టు పాలన పతనానంతరం పాశ్చాత్య దేశాలలో ప్రజల సామాజిక హక్కులపై పెద్ద ఎత్తున దాడి ప్రారంభమయ్యింది. యూరపు దేశాలలో అధికారంలో ఉండి సామ్యవాదులమని (సోషలిష్టులమని) చెప్పుకుంటున్నవారు సామాజిక భద్రతా వ్యవస్థ లన్నిటినీ నాశనంచేసే విధానాలను అమలు చేస్తున్నారు. సోషలిజం అనుకున్న ప్రతిదానినీ ధ్వంసంచేస్తున్నారు. నేడు పాశ్చాత్య దేశాలలో సాధారణ ప్రజల హక్కుల రక్షణకు నిలబడే రాజకీయ వ్యవస్థ ఏదీమిగలలేదు. వేరు వేరు రాజకీయ పార్టీల అస్తిత్వం నామమాత్రమే. కాలంగడిచేకొద్దీ వారి మధ్య విభేదాలేమీ మిగలవు. బాల్కన్లలో నేడు జరుగుతున్న యుద్ధాలు ప్రజాస్వామ్యం కోసమనటం వట్టి బూటకం. చారిత్రకంగా ఇటువంటి యుద్ధాలను వ్యతిరేకించే సోషలిష్టులే వీటిని నడుపుతున్నారు. కొన్ని దేశాలలో అధికారంలో ఉన్న పర్యావరణవాదులు నాటో బాంబు దాడులవలన జరిగే పర్యావరణ వినాశాన్ని ఆహ్వానిస్తున్నారు. డిప్లేటెడ్ యురేనియం బాంబులను వాటిని ప్రయోగించే సైనికులు ప్రత్యేక రక్షణ దుస్తులనుధరించి ప్రయోగిస్తున్నప్పటికీ అవి పర్యావరణానికి ప్రమాదకరంకాదని సమర్ధిస్తున్నారు.

ఆ విధంగా పెట్టుబడిదారీ సమాజంలో ప్రజాస్వామ్యం క్రమక్రమంగా కనుమరుగౌతున్నది. ఈ అంతర్జాతీయ వ్యవస్థ తన చట్టాలను స్వతంత్ర రాజ్యాలపైన రుద్దుతున్నందున నియంతృత్వం అన్నిచోట్లా విస్తరిస్తున్నది.

ఏకధృవ ప్రపంచం స్వతంత్ర రాజ్యాలపై తన చట్టాలను రుద్దుతున్నది. ఈ అప్రజాస్వామిక మహాశక్తి ఆదేశాలిస్తుంది, అష్టదిగ్బంధంచేస్తుంది, ఆకలిమంటలు రేపుతుంది, ఆఖరికి క్లింటన్ కూడా దీనికి లొంగిపోతాడు. ఆర్థికాధిపత్యం రాజకీయ అధికారాన్ని స్వాధీనంచేసుకుంది. తడిగుడ్డతో గొంతులుకోసే ఆర్థికాధిపత్యానికి భావోద్వేగాలు పరాయివి. ఆర్థికాధిపత్యంతో పోల్చినప్పుడు రాజకీయ నియంతృత్వం ఎంతో మానవీయమైనది. క్రూరమైన నియంతృత్వాలలో ప్రతిఘటన సాధ్యమే కాని బ్యాంకులపై తిరుగుబాటు అసాధ్యం.

.****

కమ్యూనిష్టు పాలనలో సోవియెట్ పౌరుడు భావజాల ఆమోదానికి గురైన వత్తిడి కన్నా ఎక్కువగా పాశ్చాత్య పౌరుడు పెట్టుబడిదారీ భావజాలాన్ని ఆమోదించే విధంగా వత్తిడికి గురౌతాడు. సైద్ధాంతిక ప్రచారంలో సైద్ధాంతిక భావజాలంకన్నా దానిని ప్రాచుర్యంలోకి తెచ్చే విధానం, సాధనాలు ప్రాధాన్యం వహిస్తాయి. పాశ్చాత్య ప్రసార మాధ్యమాల శక్తి వేటికన్ అధికారం ఉచ్ఛదశలో ఉన్నప్పుడు దానికున్న ప్రసార మాధ్యమాల శక్తితో పోల్చినప్పుడు ఎన్నోరెట్లు ఎక్కువ. సినిమా, టి.వి., సాహిత్యం, కళలు, పత్రికామాధ్యమం, సర్వస్వం పెట్టుబడిదారీ భావజాలవ్యాప్తికే పని చేస్తుంది. ఈ రంగంలో పనిచేస్తున్నవారంతా ఒక చిన్న కదలికపై స్పందించే తీరు పరిశీలిస్తే వీరంతా ఒకే కేంద్ర ఆదేశాలను అమలుజరుపుతున్నారని స్పష్టమౌతుంది.

సోవియెట్ రష్యా జనాభాలో10నుండి 12 శాతం మంది అధికార యంత్రాంగంలో పనిచేసేవారు,అదే అమెరికాలోనైతే జనాభాలో16నుండి20శాతం మంది

Edit with WPS Office

అధికారయంత్రాంగంలో పనిచేస్తున్నారు రష్యా కమ్యునిస్టు పార్టీ కేంద్ర కమిటీలో రెండు వేలమంది పనిచేసేవారు. సోవియెట్ కమ్యునిస్టు పార్టీ యంత్రాంగం మొత్తం లక్షా ఏభై వేలు. అదే అమెరికాలో ఐతే వందలాది పారిశ్రామిక, ఆర్థిక, అధికార రంగాలలో ఇంతకు ఎన్నోరెట్లు మంది పనిచేస్తున్నారు.

పాశ్చాత్య దేశాలలోని బహుళజాతి సంస్థల అధికార యంత్రాంగంతో పోలిస్తే సోవియెట్ కమ్యునిస్టు పార్టీ అధికార యంత్రాంగం అత్యల్పం ఐనా సోవియెట్ రష్యాలో అమలౌతున్న ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి పారిశ్రామికాభివృద్ధి లో వారి సేవలు అమూల్యమైనవి.
ఐనా దాని అధికారయంత్రంగ భారంపైనా తీవ్ర విమర్శ జరిగింది.
.....
అనువాదం: యార్లగడ్డ వెంకట రావు.

yvrao1951@gmail.com